



అరసవల్లిలో అశ్వవాహనంపై ఉత్సవ మూర్తుల ఊరేగింపు

వైభవంగా.. వైకుంఠ ఏకాదశి

- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- వెల్లివిరిసిన ఆధ్యాత్మికత



శ్రీకాకుళం: నారాయణ తిరుమలలో వజ్రకవచ దర్శనం



నారాయణ తిరుమల ఆలయంలో భక్తులు



అరసవల్లిలో భక్తుల రద్దీ

శ్రీకాకుళం కల్చరల్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): వైకుంఠ ఏకాదశి పర్వదినం వేళ.. జిల్లాలో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. శుక్రవారం వైష్ణవ, వెంకటేశ్వర తదితర ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఉత్తర ద్వార దర్శన కోసం బారులు దీరారు. శ్రీకాకుళంలోని పీఎన్ కాలనీలో నారాయణ తిరుమల, కల్యాణ వెంకటేశ్వరస్వామి, నానుబాలవారి వీధిలో విజయదుర్గమ్మ, బ్యాంకర్స్ కాలనీలో శివబాలాజీ, పాలకొండ రోడ్డులోని కోదండరామాలయం తదితర ఆలయాల్లో భక్తుల రద్దీ కనిపించింది. అలాగే అరసవల్లిలోని ఆదిత్యాలయం, చిన్నబజారు, డీసీసీబీ కాలనీ, అరస వల్లి తోట దారిలో ఉన్న వెంకటేశ్వరాలయాలకు భక్తులకు పోటెత్తారు. ఆయా చోట్ల స్వామివారిని వజ్రకవచాలు, తులసీ దళాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రీమన్నారాయణ, గోవిందా.. గోవిందా అని నామస్మరణ చేస్తూ భక్తులు పూజలు చేశారు. ఆలయాల వద్ద అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా దేవదాయశాఖ, కమిటీ సభ్యులు, పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.



శ్రీకాకుళం: విజయదుర్గ ఆలయంలో అమ్మవారికి బాలాజీగా ప్రత్యేక అలంకరణ

న్యూస్ బాక్స్

రేపు జాతీయ యువజన దినోత్సవం

అరసవల్లి, జనవరి 10(ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఈ నెల 12న జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించనున్నట్టు నెహ్రూ యువకేంద్రం డీడీ కె. వెంకట్ ఉజ్వల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువజన వ్యవహారాలు, క్రీడలు, మంత్రిత్వశాఖ, నెహ్రూ యువకేంద్రం, యువజన సర్వీసులశాఖ సెట్‌శ్రీ సంయుక్త ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హాజరు కానున్నారని తెలిపారు. యువత, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

శిక్షణను విజయవంతం చేయండి: జడ్పీ సీఈవో

అరసవిల్లి, జనవరి 10(ఆంధ్రజ్యోతి): మహిళల అక్షరాస్యతను పెంచేందుకు కేంద్రప్రభుత్వం రూపొందించిన 'ఉల్లాస్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పీ సీఈవో శ్రీధర్ రాజా పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పంచాయతీ వనరుల కేంద్రం సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ఉల్లాస్ రెండో విడత శిక్షణను ఆయన ప్రారంభించారు. వయోజన విద్యపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో తిరుమల చైతన్య, వయోజన విద్య ఏడీ ముద్దాడ వెంకట రమణ, ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ, టీసీఎస్ ఏపీ ఇన్‌చార్జి విశ్వనాథ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వారిలో మార్పు వస్తుందా?

- మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న యువకులు
- అధికశాతం రోడ్డు ప్రమాదాలకు వారే కారణం
- అవగాహన కల్పిస్తున్న పోలీసులు.. విస్తృత తనిఖీలు



శ్రీకాకుళంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేస్తున్న పోలీసులు

శ్రీకాకుళం క్రైం, జనవరి 10(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు ఎన్ని చర్యలు చేపడుతున్నా.. కొందరు మందుబాబుల తీరు మారడం లేదు. రోడ్డు ప్రమాదాల్లో అధికశాతం మంది 25 ఏళ్ల లోపు యువకులే మద్యం సేవించి వాహనాలు నడుపుతూ.. గాయపడి ప్రాణాలు కోల్పోతున్నారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నారు. ఆపై జైలు శిక్ష విధిస్తున్నా సరే మద్యం సేవించి వాహనం నడుపుతున్న వారి సంఖ్య తగ్గడం లేదు. ప్రస్తుతం సంక్రాంతి నేపథ్యంలో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో మరింత విస్తృతంగా వాహన తనిఖీలు చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.

- 2023లో జిల్లాలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 2,635 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. 2024లో 3,282 మందిపై కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆరుగురికి 20 రోజుల సాధారణ జైలు శిక్షను కోర్టు విధించింది. వీరిలో ముగ్గురు రౌడీషీటర్లు కూడా ఉన్నారు.



- జిల్లాలో గతేడాది సుమారు 900 రోడ్డు ప్రమాదాలు జరగ్గా, 282 మంది మరణించారు. వీటిలో అధిక శాతం ప్రమాదాలు.. వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడపడమే కారణమని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ నేపథ్యంలో కొన్నాళ్లుగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల పేరుతో పోలీసులు బ్రీత్ అనలైజర్లతో తనిఖీ లు చేశారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే మొదట్లో వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించేవారు. దీని వల్ల మందుబాబుల తీరులో ఎటువంటి మార్పు రాకపోవడంతో (మిగతా 6వ పేజీలో..)

విస్తృత తనిఖీలు చేపడుతున్నాం

కొందరు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ రోడ్డు ప్ర మాదాలకు కారణమవుతున్నారు. జిల్లావ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం. ప్రతిరోజు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తు న్నాం. మందుబాబుల్లో మార్పు కోసం తనిఖీల్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరుపరుస్తున్నాం. కొంతమందికి జైలు శిక్ష కూడా పడుతోంది. ప్రశాంతమైన సమాజానికి ప్రజలు సహక రించాలి. యువకుల నడవడికపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించా లి. వారు చెడు వ్యసనాలకు బానిస కాకుండా చూసుకోవాలి. డ్రంక్ అండ్‌డ్రైవ్‌లో పట్టుబడిన యువకులతో వారి తల్లిదండ్రులకు ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో అవగాహన కల్పిస్తున్నాం. ఇకపై మద్యం సేవించి వాహనాలు నడిపే యువకుల తల్లిదండ్రులపై కూడా కేసులు పెడతాం.

- కేవీ మహేశ్వరరెడ్డి, ఎస్పీ

భక్తులకు ఇబ్బంది కలగకూడదు

- ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి

అరసవల్లి, జనవరి 10(ఆంధ్రజ్యోతి): అరసవల్లిలో రథసప్తమిని రాష్ట్ర పండుగగా నిర్వహించనున్న నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆదేశించారు. భక్తులకు ఇబ్బంది కల్గించొద్దని స్పష్టం చేశారు. శుక్రవారం ఏఎస్పీ రమణ, సిబ్బందితో కలిసి.. అరసవల్లిలోని మిల్లు జంక్షన్, ఆలయ పరిసరాలను పరిశీలించారు. వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై డీఎస్పీ వివేకానందతో కలిసి చర్చించారు. అలాగే ఉచిత క్యూలైన్ల ఏర్పాటు, ప్రత్యేక ప్రవేశ దర్శనం, వీఐపీ వాహనాల పార్కింగ్, ఆలయంలోకి భక్తులు వచ్చి.. బయటకు వెళ్లేందుకు చేసే ఏర్పాట్లపై ఈవో వై. భద్రాజీ, సూపరింటెండెంట్ కనకరాజు, ఇతర అధికారులతో మాట్లాడారు. ఇంద్ర పుష్కరిణి వద్ద ఏర్పాట్లు, కేశఖండనశాల, భక్తులకు ప్రసాద వితరణ, ప్రత్యేక ప్రవేశ దర్శనాలకు సంబంధించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సీఐ పైడపు నాయుడు, ఎస్ఐ హరికృష్ణ, ఏఎస్ఐ రమేష్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఈవోతో మాట్లాడుతున్న ఎస్పీ

ఊరెళ్తున్నారా.. జాగ్రత్త 6లో

మందుల్లేవ్



- జిల్లా కేంద్రాసుపత్రికి చాలీచాలని బడ్జెట్
- రోగులకు తప్పని ఇబ్బందులు

టెక్కలి, జనవరి 10(ఆంధ్రజ్యోతి): పేరుకే జిల్లా కేంద్రాసుపత్రి. ఇక్కడ పూర్తిస్థాయిలో మందులు ఉండవు. వంద పడకల ఏరియా ఆసుపత్రి నుంచి 200 పడకల జిల్లా కేంద్రాసుపత్రిగా అప్‌గ్రేడ్ అయినా.. మందుల కేటాయింపునకు బడ్జెట్ నామమాత్రమే. దీంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇదీ టెక్కలిలోని జిల్లా కేంద్రాసుపత్రిలో దుస్థితి. ఈ ఆస్పత్రికి రోజుకి 600 నుంచి 700 మంది ఔట్‌పేషెంట్లు, ప్రతిరోజూ 30 మందికి తగ్గకుండా ఇన్‌పేషెంట్లు ఉంటారు. సోమవారం అదనంగా మరో వందమంది ఓపీ రోగుల సంఖ్య పెరుగుతుంది. రోగుల తాకిడికి తగ్గట్టు ఇక్కడ మందులు దొరకడం లేదు. అవసరమైన మందుల కోసం సెంట్రల్ డ్రగ్ స్టోర్స్‌కి ఇండెంట్ పెట్టినా.. వారి దగ్గర ఆ మందులు లేవంటూ చేతులెత్తేస్తున్నారు. దీంతో వైద్యులు కొన్ని సందర్భాల్లో రోగులకు అత్యవసర పరిస్థితులను బట్టి బయట లభ్యమయ్యే మందులు రాయాల్సిన పరిస్థితి దాపురించింది.

ఇంజక్షన్లూ అంతే..

- జిల్లా కేంద్రాసుపత్రిలో కొన్నిరకాల మందుల కొరత ఏర్పడింది. యాంటీబయాటిక్‌కు సంబంధించిన యాంటిసిలిన్, జంటామైసిన్ వంటి ఇంజక్షన్లు, ఫిట్స్‌కు సంబంధించిన ఫినోటోయిన్ ఇంజక్షన్, విటమిన్-కేకు సంబంధించిన ఇంజక్షన్, గర్భిణులు, హైబీపీ వచ్చే వారికి అత్యవసరంగా వచ్చే లేబిట్‌లాల్ వంటి ఇంజక్షన్లు అందుబాటులో లేవు. ఇక కాలిన గాయాలకు వాడే సిల్వర్ ఎక్స్ ఆయింట్మెంట్, కిడ్నీ రోగులకు అవసరమయ్యే లాసిక్స్ మాత్రలు, డయేరియా(విరోచనాలు), ఫిరిజోలోడాన్, చలి కాలంలో ఆయాసం రోగులకు ఇచ్చే ఆస్తాలిన్, బీపీకి సంబంధించిన ఎటెన్‌లాల్, ఎంలోడిఫిన్ వంటి మాత్రలు లేవు. యాంటీబయాటిక్‌కు సంబంధించిన సెఫిక్‌లైన్, ఎమాక్సిలిన్, పరగడుపున ఇచ్చే పాంటాప్, జ్వరానికి ఇచ్చే పారాసిట్మల్ 500ఎంజీ (మిగతా 6వ పేజీలో..)



టెక్కలిలో జిల్లా కేంద్రాసుపత్రి

క్రీడా పరికరాలు వస్తున్నాయ్!

- పాఠశాలలకు సమకూర్చనున్న ప్రభుత్వం
- కొనుగోలుకు నిధుల కేటాయింపు
- ఇప్పటికే ఆన్‌లైన్‌లో వివరాల నమోదు
- గత వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యం



వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు (ఫైల్)

హరిపురం, జనవరి 10(ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ హయాంలో క్రీడారంగం నిర్లక్ష్యానికి గురైంది. గత ఐదేళ్లపాటు ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల నిర్వహణను పూర్తిగా విస్మరించింది. ఎలాంటి క్రీడా పరికరాలను మంజూరు చేయలేదు. దీంతో విద్యార్థులు ఆటలకు దూరమయ్యారు. ప్రస్తుత కూటమి ప్రభు త్వం.. క్రీడా రంగానికి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తోంది. విద్యార్థుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు వారికి పోషకాహారం, క్రీడా సామగ్రి సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు పాఠశాలల వారీగా వివరాలను కోరుతూ సమగ్ర శిక్ష ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. దీంతో విద్యార్థులకు ఇష్టమైన క్రీడాంశాలను క్రోడీకరించి, దీనికి అనుగుణంగా ఏఏ పరికరాలు అవసరం వంటి వివరాలను ఇప్పటికే ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. వీటి కొనుగోలుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయనుంది.

ఐదేళ్లూ నిర్లక్ష్యం..

జిల్లావ్యాప్తంగా 80 శాతానికి పైగా ప్రభుత్వ పాఠశాలలకు మైదానాలు ఉన్నాయి. టీడీపీ ప్రభుత్వ హయాంలో జిల్లాపరిషత్, సర్వశిక్ష అభియాన్ నుంచి నిధులు వెచ్చించి పాఠశాలలకు క్రీడా పరికరాలు సమకూర్చేవారు. వాలీబాల్, ఖోఖో, క్రికెట్, బ్యాడ్మింటన్ తదితర క్రీడా కిట్లను అందించేవారు. వాటితో ప్రతిరోజూ సాయంత్రం విద్యార్థులు సాధన చేసేవారు. అయితే, వైసీపీ ప్రభుత్వం వచ్చాక పాఠశాలల్లో క్రీడల నిర్వహణను గాలికొదిలేసింది. ఎలాంటి క్రీడా సామగ్రి మంజూరు కాకపోవడంతో విద్యార్థులు ఆటలకు దూరమయ్యారు. అలాగే మైదానాల అభివృద్ధిని కూడా పట్టించుకోలేదు. ఫలితంగా తుప్పలు, గుంతలతో అధ్వానంగా మారాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం క్రీడా సామగ్రి పంపిణీకి శ్రీకారం చుట్టింది. అవసరమైన పరికరాల వివ రాలను గత నెలలోనే సంబంధిత అధికారులకు పాఠశాలల నుంచి సమర్పించారు. క్రీడా కిట్ల కొనుగోలు కోసం ప్రాథమిక పాఠశాలలకు రూ.7 వేలు, ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.14వేలు, ఉన్నత పాఠశాలలకు రూ.30వేలు చొప్పున అందించనున్నారు. దీనివల్ల జిల్లాలోని 2,329 పాఠశాలల్లో 1,26,236 మంది విద్యార్థులకు లబ్ధి కలుగనుంది.

విద్యార్థులకు ప్రయోజనం



ప్రభుత్వ నిర్ణయంతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. ప్రతి పాఠశాల నుంచి విద్యార్థులకు అవసరమయ్యే క్రీడా సామగ్రిని ఎంపిక చేసుకొనే అవకాశం కల్పించారు. నాణ్యత కలిగిన కంపెనీలను జాబితాలో పెట్టారు. ఇది మంచి పరిణామం. క్రీడలు, విద్యార్థులపై విద్యాశాఖామంత్రి లోకేశ్‌కు ఉన్న అంకిత భావానికి నిదర్శనమిది.

- ఎంవీ రమణ, అధ్యక్షుడు, జిల్లా పీఈటీ అసోసియేషన్, శ్రీకాకుళం

ముక్కోటి వైభవం

● వైష్ణవాలయాల్లో పూజలు ● వైకుంఠ ద్వార దర్శనానికి భక్తుల బారులు
● సుందరంగా ముస్తాబైన ఆలయాలు

ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం జిల్లాలోని వైష్ణవాలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనానికి వేకువజాము నుంచే ఆలయాల వద్ద భక్తులు బారులుతీరారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని వివిధ ఆలయాలతో పాటు పలాస, మందస, టెక్కలి, ఇచ్ఛాపురం ప్రాంతాల్లోని వేంకటేశ్వర, జగన్నాథ, శ్రీకృష్ణాలయాలు భక్తులతో కిక్కిరిశాయి. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయాలను వివిధ రకాల పూవులు, విద్యుత్తు దీపాలతో సుందరంగా అలంకరించారు.

-ఆంధ్రజ్యోతి బృందం


అరసవల్లి: ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటున్న భక్తులు


అరసవల్లి: రమ్య తిరుమలలో విశేషాలంకరణలో..


శ్రీకాకుళం కల్చరల్: శివ బాలాజీ ఆలయంలో..


నరసన్నపేట: దశావతారాల రూపంలో శ్రీనివాసుడు


శ్రీకాకుళం: నారాయణ తిరుమల వద్ద హరిదాసు సందడి


అరసవల్లి: స్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం


జి.సిగడాం: ఉత్తర ద్వార దర్శనం కోసం బారులు తీరిన భక్తులు


ఇచ్ఛాపురం: బొడ్డకాళి వెంకన్న స్వామి...


కాశీబుగ్గ: కన్యకాపరమేశ్వరి ఆలయంలో కచేరి


శ్రీకాకుళం: ధ్వజ స్తంభానికి పూజలు


ఆమదాలవలస: షలంత్రి గ్రామంలో తిరువీధి నిర్వహిస్తున్న దృశ్యం


పలాస: ఉల్లాసపేట వేంకటేశ్వరుని సన్నిధిలో..


ఎల్.ఎన్.పేట: తురకపేట జంక్షన్‌లోని వేంకటేశ్వరాలయంలో పూజలు


ఎచ్చెర్ల: అల్లినగరంలోని రమా సత్యనారాయణ స్వామి సన్నిధిలో భక్తులు


మెళియాపుట్టి: ఉత్తర ద్వారం నుంచి స్వామిని దర్శించుకుంటున్న భక్తులు


పాతపట్నం: పాతపట్నం శ్రీ కల్యాణ వేంకటేశ్వరుని ఆలయం వద్ద క్యూలో భక్తులు



మందస: వాసుదేవ పెరుమాళ్ ఆలయంలో ధ్వజ స్తంభానికి భక్తుల పూజలు


టెక్కలి: వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ


గార: శ్వేతగిరి వేణుగోపాలునికి అభిషేకం

ఆనందంగా పండుగ చేసుకుందాం

● ఎల్‌హెచ్ఎమ్ఎస్‌ను వినియోగించుకోండి
● కోడిపందాలు, పేకాట ఆడితే చర్యలు తప్పవు ● ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి



శ్రీకాకుళంక్రైం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజలు సంక్రాంతి పండుగను భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా... కుటుంబ సభ్యులతో ఆనందంగా చేసుకోవాలని ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా పేకాట, కోడి పందాలు, గుండాట, డొక్కాట, బెట్టింగ్ వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పండుగ సెలవుల్లో ప్రజలు తమ స్వగ్రామాలకు వెళ్లేటప్పుడు విలువైన అభరణాలు లాకరులో పెట్టాలని, తమ వెంట తీసుకెళ్ళి భద్రపరుచుకోవాలని సూచించారు. అలాకాకుండా సంబంధిత పోలీసు స్టేషన్‌లో తెలియజేస్తే ఎల్‌హెచ్ఎమ్ఎస్ ద్వారా వారి ఇళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాత్రి గస్తీ పెంచుతామన్నారు. పండుగ సమయాల్లో ఎల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దని సూచించారు. మద్యం తాగి వాహనాలను నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈవ్‌టీజింగ్, అల్లర్లకు పాల్పడితే కేసులు తప్పవని స్పష్టం చేశారు. రహదారి మార్గాలు, ముఖ్య కూడళ్లలో పోలీసు పెట్రోలింగ్, బీట్ సిబ్బందితో ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేస్తామని ఎస్పీ తెలిపారు. అక్రమ మద్యం రవాణాను అరికట్టేందుకు విస్తృతంగా వాహన తనిఖీలు చేపడతామన్నారు. ఎవరైనా పేకాట, కోడి పందాలు, బెట్టింగ్ వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు తెలిస్తే 63099 90800, 63099 90886, 100, 63099 90933 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అటువంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

వారిలో మార్పు వస్తుందా?

(ఐదో పేజీ తరువాయి)

తమ పంథా మార్చారు. మద్యం సేవించి వాహనాలు నడుపు తూ పట్టుబడిన వారికి జరిమానా విధించి వదిలేయకుండా కోర్టులో హాజరుపరచడం ప్రారంభించారు. కోర్టు విచారణ జరిపి మొదటిసారి పట్టుబడిన వారికి రూ.150 నుంచి రూ.2వేల వరకు జరిమానా విధి స్తుంది. రెండోసారి పట్టుబడితే జైలు శిక్ష విధించడం ఖాయం. దీని వల్ల మందుబాబుల తీరులో మార్పు వస్తుందని న్యాయ స్థానంతో పాటు పోలీసు శాఖ భావిస్తుంది. కానీ ఆశించిన స్థాయిలో మార్పు కనిపించకపోవడం విస్మయానికి గురిచేస్తోంది.

మందుల్లేవ్

(ఐదో పేజీ తరువాయి)

మాత్రలు కూడా లేని పరిస్థితి నెలకొంది. ఏపీఎంఎస్ఐడీసీ నుంచి జిల్లా సెంట్రల్ డ్రగ్ స్టోర్స్‌కు, అక్కడ నుంచి జిల్లా కేంద్రాసుపత్రికి ప్రతి మూడు నెలలకోసారి మందులు సరఫరా అవుతుంటాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏపీఎంఎస్ఐడీసీకి సుమారు 300 రకాలకుపైగా మందులు నిలిపేసింది. దీంతో మందుల కొరత అనివార్యమైంది. ఆయా ఏరియా ఆస్పత్రులు, జిల్లా కేంద్రాస్పత్రులు పలు రకాల మందులు ఇండెంట్ పెట్టినా సుమారు 16 రకాల మందులు ఇవ్వలేమని ఇప్పటికే సెంట్రల్‌డ్రగ్ స్టోర్స్ చేతులెత్తేసింది.

● జిల్లా కేంద్రాసుపత్రికి 2024-25 విడతల వారీగా బడ్జెట్ పరిశీలిస్తే.. ఏప్రిల్ నుంచి జూన్ వరకు మొదటివిడత రూ.13.10లక్షలు, జూలై నుంచి సెప్టెంబరు వరకు రెండో విడత రూ.15.74 లక్షలు, అక్టోబరు నుంచి డిసెంబరు వరకు మూడో విడత రూ.19.83 లక్షలు, జనవరి నుంచి మార్చి వరకు నాలుగో విడత రూ.31.10 లక్షలు వరకు కేటాయించారు. చాలీచాలని బడ్జెట్‌తో రోగులకు అరకొర మందుల సరఫరా జరుగుతోంది. మందులకు అదనపు బడ్జెట్ కేటాయించాలని పలువురు కోరుతున్నారు. ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో మందులు అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై సూపరింటెండెంట్ డాక్టర్ బొడ్డేపల్లి సూర్యారావు వద్ద ప్రస్తావించగా ఉన్న మేరకు రోగులకు మందులు అందిస్తున్నామని తెలిపారు. అవసరమైన మందులు కొన్ని స్థానికంగా కొనుగోలు చేస్తున్నామన్నారు. మందులు కొరత అంశాన్ని డైరెక్టర్ ఆఫ్ సెకెండరీ హెల్త్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

ఊరెళ్తున్నారా? జాగ్రత్త



● బంగారం, నగదు ఇంట్లో ఉంచవద్దు
● పోలీసులకు సమాచారం ఇస్తే మేలు
● ఎల్‌హెచ్ఎంఎస్ యాప్‌తో నిఘా

హిరమండలం/నరసన్నపేట, జనవరి 10 (ఆంధ్రజ్యోతి)

సంక్రాంతి సెలవులొచ్చాయి. ప్రజలు పట్టణాల నుంచి సంక్రాంతి వేడుకల కోసం పల్లెబాట పడుతున్నారు. మరికొందరు బంధుమిత్రులతో విహార, తీర్థయాత్రలకు వెళుతున్నారు. రైళ్లు, బస్సులు కిక్కిరిసి ఉంటున్నాయి. దీంతో ఎవరికి వారే ఆటోలు, వ్యానులు, కార్లు వంటి ప్రైవేటు వాహనాలలో వివిధ ప్రాంతాలకు వెళుతున్నారు. ఇంకొందరైతే ద్విచక్ర వాహనాలపైనా ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో కొన్నిచోట్ల ప్రమాద సంఘటనలూ చోటుచేసుకుంటున్నాయి. అంతేకాకుండా ఇళ్లకు తాళాలు వేసి ఊరు వెళ్లేటపుడు చోరీల కోసం దొంగలు మాటు వేసి ఉన్నారు. తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్నారు. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుల సూచనలు పాటించి...జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది.

ప్రయాణాల్లో ఇలా..

● కిక్కిరిసిన బస్సులు, రైళ్లలో గేటు వద్ద కూర్చోవడం, నిల్చోవడం చేయకూడదు. మహిళలు మెడలో విలువైన ఆభరణాలు వేసుకొని కిటికీల వద్ద కూర్చోకూడదు. ● గంజాయి వంటి మత్తు పదార్థాలు తరలించే ముఠా ప్రయాణించే అవకాశాలు ఉంటుంది. అందువల్ల ఇతరుల లగేజీ చూసే బాధ్యత తీసుకోకూడదు. ● ద్విచక్ర వాహనాలు కార్లు, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణించొద్దు. ● సామగ్రి తరలించే వ్యాన్లు, ట్రాక్టర్లు, తొట్టి, ఆటోల వంటి వాటిలో ప్రయాణం ప్రమాదకరం.

వీటిని మరువద్దు..

ఇళ్లలో దొంగతనాలు జరగకుండా ఉండాలంటే పోలీసులు కొన్ని సూచనలు చేస్తున్నారు.

● సాంకేతిక పరిజ్ఞానంతో ఇంటి చుట్టూ నిఘా ఉంచుకోవాలి. ● ఊరు వెళ్తున్నట్టు గస్తీ పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ● ఇరుగు పొరుగు వారికి తమ ఇంటిపై ఒక కన్నేసి ఉంచమని చెప్పాలి. ● ఇంటికి తాళం కనిపించకుండా కర్టెన్ అడ్డుగా వేయాలి. ● ఇంట్లో నిత్యం విద్యుత్ బల్బు వెలుగుతూ ఉండేలా చూసుకోవాలి.

ప్రమాదాలకు ఆస్కారం లేకుండా...

● ఎక్కువ రోజులు ఊరెళ్లాల్సి వస్తే ఎలక్ట్రానిక్ పరికరాలైన ఫ్రిజ్, ఏసీ, వాషింగ్ మెషిన్, చార్జర్ల వంటి వాటిని ప్లగ్‌ల నుంచి తీసివేయాలి. ● గ్యాస్ రెగ్యులేటర్ కట్టేయడంతో పాటు వీలైతే సిలిండర్ నుంచి వేరు చేస్తే మంచిది. ● సాధ్యమైనంత వరకు బ్యాంకు లాకర్లలో ఆభరణాలు, నగదు భద్రపరుచుకోవడం ఉత్తమం. ● అప్రమత్తత అవసరం. ● జలపాతాల వద్దకు వెళ్లేటపుడు అప్రమత్తంగా ఉండాలి. ● బీచ్‌ల వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ లోతైన, నిర్జీవ ప్రదేశాల్లో స్నానాలకు దిగకూడదు. ● జంతు ప్రదర్శన శాలల్లోనూ జాగ్రత్తలు పాటించాలి. పిల్లలు సెల్ఫీల కోసం ప్రయయత్నించి ప్రమాదానికి గురవుతుంటారు.


కంచిలి: ఎల్‌హెచ్ఎంఎస్‌పై శుక్రవారం ప్రచారం చేస్తున్న పోలీసు ఉద్యోగి

చోరీలకు అడ్డుకట్ట ఇలా...

తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దొంగలు చోరీలకు పాల్పడుతుంటారు. వీటిని అరికట్టేందుకు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్ర పోలీసు శాఖ 2017 సెప్టెంబరులో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్ఎంఎస్)ను ప్రారంభించింది. సాంకేతికతతో నేరాలు అదుపు చేసేందుకు ఈ వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుంది. కానీ ప్రజల్లో అవగాహన లేకపోవడం వల్ల... దీనిని ప్రారంభించి ఏడేళ్లు దాటినా వినియోగించుకుంటున్న వారి సంఖ్య తక్కువగానే ఉంటోంది.

ఎలా పనిచేస్తుందంటే...

గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఎల్‌హెచ్ఎంఎస్ ఏపీ పోలీస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఫోన్ నెంబరు, చిరునామాతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. తర్వాత వచ్చే ఐడీని భద్రపరుచుకోవాలి. ఊరు వెళ్లాల్సిన సందర్భంలో యాప్‌లోకి వెళ్లి... యూజర్ ఐడీని నమోదు చేయాలి. ఊరికి వెళ్లే సమయం... తిరిగి వచ్చే సమయాన్ని టైప్ చేసి... రిక్వెస్ట్ పోలీస్ వాచ్ అనే ఆప్షన్ ఎంచుకోవాలి. సమాచారం అందుకున్న కంట్రోల్ రూమ్ పోలీసులు... స్థానిక పోలీసుల సహకారంతో రిక్వెస్ట్ వచ్చిన అడ్రస్‌లో వైఫై రూటర్, సెన్సార్‌తో పనిచేసే మోషన్ కెమెరాలు ఏర్పాటు చేసి, పోలీస్ కంట్రోల్ రూమ్‌కి అనుసంధానం చేస్తారు. తాళం వేసి ఉన్న ఇంట్లోకి అపరిచితులు చొరబడేందుకు ప్రయత్నిస్తే సెన్సార్ ద్వారా కంట్రోల్ రూం, లోకల్ పోలీసులను అప్రమత్తం చేస్తుంది. నిమిషాల వ్యవధిలో పోలీసులు అక్కడికి చేరుకుని దొంగలను పట్టుకునే అవకాశం ఉంటుంది. దీనిపై ఇటీవల కాలంలో పోలీసులు ఎక్కడికక్కడ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఎలా వినియోగించుకోవాలో తెలియజేస్తున్నారు.

నిఘా పెంచాం..

నరసన్నపేట పట్టణంలో గల శివారు ప్రాంతాల ఇళ్లపై నిఘా పెంచాం. కాలనీల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. తాళాలు వేసి స్వగ్రామాలకు వెళ్లేవారు పోలీసులకు సమాచారం ఇస్తే గస్తీ పెంచుతాం. విలువైన వస్తువులు, బంగారం ఇళ్లలో ఉంచవద్దు.

-జె.శ్రీనివాసరావు, సీఐ, నరసన్నపేట


ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ దుర్గాప్రసాద్ (ఫైల్)

దొంగలపై కేడీషీట్ తెరుస్తాం

- ఎస్పీ మహేశ్వరరెడ్డి
- ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలు అరెస్టు

శ్రీకాకుళం క్రైం, జనవరి 10(ఆంధ్రజ్యోతి): దొంగతనాలకు పాల్పడుతున్న వారిపై కేడీషీట్ తెరుస్తామని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో దొంగతనాలు చేస్తున్న ఇద్దరు అంతర్రాష్ట్ర గొలుసు దొంగలను పోలీసులు అరెస్టు చేసినట్టు తెలిపారు. ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లా బరంపురానికి చెందిన సుజిత్ కుమార్ పాడి, బాలకృష్ణ సాహు.. కొత్తూరు, మందస, ఎచ్చెర్ల, కోటబొమ్మాళి పోలీసు స్టేషన్ల పరిధిలో గొలుసు దొంగతనాలకు పాల్పడ్డారన్నారు. వీరిద్దరూ 2024 డిసెంబరు 28న కొత్తూరు మండలం కాశీపురం గ్రామంలో రోడ్డుపై నడిచి వెళ్తున్న ఓ మహిళ మెడలోని తులంన్నర బంగారు పుస్తెల తాడును ఎదురుగా బైక్‌పై వచ్చిన తెంపేసుకుని పారిపోయారు. అదే ఏడాది నవంబరు 8న మందస మండలం నర్సింగపురం గ్రామం వెళ్తున్న ఓ మహిళ మెడలో పావు తక్కువ మూడు తులాలు బంగారు పుస్తలతాడును బైక్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు తెంపేసి పట్టుకుని పారిపోయారు. గత నెల 28న ఎచ్చెర్ల బైపాస్ సమీపంలో గొర్రెలు మేపుతున్న మహిళ మెడలోని రెండు తులాల పుస్తెల తాడును ఇద్దరు వ్యక్తులు బైక్ వచ్చి తెంపి పారిపోదామని ప్రయత్నించగా.. ఆ మహిళ ప్రతిఘటించడంతో ఆమె చేతిలో అర తులం బంగారం తాడు ఉండిపోయింది. అలాగే కోటబొమ్మాళి మండలం నారాయణపురం సంతలో సామగ్రి కొనుక్కొని తిరిగి ఇంటికి వెళ్తున్న మహిళ మెడలో పుస్తల తాడును కూడా తెంపేసి పట్టుకుని పారిపోయారు. ఇలా దొంగతనం చేసిన బంగారు ఆభరణాలు వారిద్దరు తమ ఇళ్లల్లో దాచి పెట్టారు. కాగా బరంపురం గొడవల్లో అరెస్ట్ అయిన సుజిత్‌కు జైలులో బాలకృష్ణ పరిచయం అయ్యాడు. జైలు నుంచి విడుదలైన తర్వాత వీరిద్దరు దొంగతనాలకు పాల్పడ్డారు. 2016 నుంచి 2024 వరకు వీరిద్దరిపై జిల్లాలో 32 కేసులు ఉన్నాయని, వీటిలో కంచిలి, మందస, బారువ, నందిగాం కేసుల్లో ఇద్దరికి గతంలో శిక్ష పడిందని ఎస్పీ వివరించారు. ఈ నెల 9న మెట్టూరు జంక్షన్ వద్ద కొత్తురు పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా పై నేరాలకు పాల్పడినట్టు అంగీకరించారు. వీరి నుంచి ఏడున్నర తులాల బంగారు ఆభరణాలు రికవరీ చేసినట్టు ఎస్పీ తెలిపారు. అలాగే వీరిద్దరిపై కేడీషీట్స్ కూడా తెరుస్తామని స్పష్టం చేశారు. ఈ కేసును ఏఎస్పీ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఛేదించిన కొత్తూరు సీఐ సీహెచ్ ప్రసాద్, ఎస్ఐ అమీర్ అలీ, కానిస్టేబుల్స్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో ఎస్పీతో పాటు ఏఎస్పీలు శ్రీనివాసరావు, రమణ, ఎస్‌బీ సీఐ ఇమాన్యుయల్ రాజు తదితరులు పాల్గొన్నారు.


వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

చక్రధర పెరుమాళ్ల సన్నిధిలో ప్రభుత్వ విప్ అశోక్


స్వామివారిని దర్శిస్తున్న విప్ అశోక్

కవిటి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ముక్కోటి ఏకాదశి సందర్భంగా బెజ్జిపుట్టుగలోని చక్రధర పెరుమాళ్ల స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనాన్ని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ చేశారు. శుక్రవారం ఏకాదశి పురష్కరించుకొని మండలంలోని పలు వైష్ణవాలయాల్లో భక్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కవిటిలోని రఘునాథస్వామి ఆలయంలో అఖండ నామసంకీర్తన, గోపూజ నిర్వహించారు.

వెండి కిరీటాలు బహూకరణ



ఇచ్ఛాపురం, జనవరి 10(ఆంధ్రజ్యోతి): స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో ఉన్న వేంకటేశ్వరస్వామి దేవాలయానికి పట్టణానికి చెందిన భక్తుడు ఈశ్వరరెడ్డి రూ.2లక్షలు విలువ చేసే వెండి కిరీటాలను శ్రీదేవి-భూదేవి సమేత వేంకటేశ్వర స్వామివారికి బహూకరించారు. ఈ కిరీటాలను ఆలయ కమిటీ సభ్యులు వెండి కిరీటాలను స్వామి వార్లకు అలంకరించారు.

ప్రమాదాలపై మాక్‌డ్రిల్


మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న అధికారులు

ఎచ్చెర్ల, జనవరి 10(ఆంధ్రజ్యోతి): పొన్నాడ పరిధిలోని దీపక్ ఫైనింగ్ సొల్యూషన్స్ లిమిటెడ్ యూనిట్‌లో ప్రమాదాలపై మాక్‌డ్రిల్ శుక్రవారం జరిగింది. పరిశ్రమల శాఖ, అగ్నిమాపక శాఖ, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సంయుక్తంగా మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రమాదాలపై అవగాహన, భద్రతా పరికరాల వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవల్సిన జాగ్రత్తలపై కార్మికులకు, సిబ్బందికి వివరించారు. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి.రాంబాబు, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి మోహనరావు, యూనిట్ హెడ్ మనోజ్, ఎన్‌డీఆర్ఎఫ్ అధికారి రాము తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిలో మేట్లే కీలకం

రణస్థలం, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ఉపాధి పథకంలో మేట్లు ఎంతో కీలకమని డ్వామా పీడీ బి.సుధాకరరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రణస్థలం, లావేరు మండలాలకు చెందిన ఉపాధి క్షేత్ర సహాయకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రతి ఆవాస గ్రామంలోను 40 నుంచి 50 మంది వేతనదారులకు ఒక శ్రమశక్తి సంఘాలను ఏర్పాటు చేసి, ప్రతి సంఘానికి చదువుకున్న వ్యక్తిని మేటుగా నియమించాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీ లోకేష్, ఏపీవోలు ఎంఎస్ నాయుడు, ఆర్.సత్యవతి, జేఈ గౌరీకృష్ణ, లెలిన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు పరిశీలన


ఆక్రమణలు పరిశీలిస్తున్న రెవెన్యూ సిబ్బంది

జి.సిగడాం, జనవరి 10(ఆంధ్రజ్యోతి): రామసాగరంలో గల ఆక్రమణలను రెవెన్యూ అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఇటీవల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో గ్రామానికి చెందిన పలువురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చెరువులో గల ఆక్రమణలతో పాటు, ప్రభుత్వ భూములు, స్థానిక ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఆవరణలో అక్రమ నిర్మాణాలను పరిశీలించి ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వనున్నట్టు వారు తెలిపారు. ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్టు తెలిపారు. మండల సర్వేయర్ ఎల్.శాంతారావు, సర్వేయర్స్ మొయ్యి ఈశ్వరరావు, హేమంత్, వీఆర్వో సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దేహ దారుఢ్య పరీక్షలు



ఎచ్చెర్ల, జనవరి 10(ఆంధ్రజ్యోతి): పోలీసు కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో భాగంగా ఎచ్చెర్లలోని సాయుధ పోలీసు మైదానంలో శుక్రవారం నిర్వహించిన శారీరక దారుఢ్య ఎంపికల్లో 275 మంది అర్హత సాధించారు. ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి పర్యవేక్షణలో ఈ పరీక్షలు నిర్వహించారు. 661 మంది అభ్యర్థుల హాజరుకావల్సి ఉండగా, 400 మంది హాజరయ్యారు. కాగా ఈ నెల 8వ తేదీన జరగాల్సిన దేహదారుఢ్య పరీక్షలు ఈ నెల 11న హాజరుకావాలని ఎస్పీ కోరారు.

క్రీడాకారులు పాల్గొనాలి

ఆమదాలవలస, జనవరి 10(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 17వ వార్డు పరిధి పూజారిపేట యూత్ ఆధ్వర్యంలో పీబీసీఎల్-2 క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని, యువత ఈ పోటీల్లో పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. పూజారిపేట యూత్ తరపున ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు క్రీడా వినోద కార్యక్రమాలు అందరి సహాయ సహకారాలతో జరుగుతున్న విషయం విదితమేనన్నారు. ఈ నెల 13వ తేదీ వరకు పట్టణంలోని పూజారిపేటలో ఉన్న ఆదిత్య స్కూల్ క్రీడా ప్రాంగణంలో పీబీసీఎల్ సెషన్-2ను ఏర్పాటు చేశామని, ఆసక్తి ఉన్న క్రీడాకారులు పాల్గొనాలన్నారు. వివరాలకు 7036872472, 7780375425 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

సంక్రాంతి సంబరాలు


ఎచ్చెర్ల: వెంకటేశ్వర కళాశాలలో కోలాటం ఆడుతున్న విద్యార్థినులు


నరసన్నపేట: జ్ఞానజ్యోతి కళాశాలలో.

శ్రీకాకుళం కల్చరల్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): మునసబు పేట వద్ద గల గాయత్రి కళాశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు సందడిగా నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం భోగి మంటను ప్రిన్సిపాల్ పులఖండం శ్రీనివాసరావు వెలిగించారు. విద్యా సంస్థల అధినేత జీవీ స్వామినాయుడు, కరస్పాండెంట్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

- ఎచ్చెర్ల, జనవరి 10(ఆంధ్రజ్యోతి): శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం)లో, శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎచ్చెర్ల)లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో హాజరయ్యారు. భోగిమంటలు, పొంగలి తయారీ, నాటు బండ్లు, ముగ్గుల పోటీలు నిర్వహించారు.
- నరసన్నపేట, జనవరి 10(ఆంధ్రజ్యోతి): పట్టణంలో పలు కళాశాలల్లో శుక్రవారం సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. పద్మావతి, జ్ఞానజ్యోతి, ఎల్‌వీఆర్, ఎంఎల్ఆర్‌నాయుడు కళాశాలల్లో విద్యార్థులు రంగవల్లికలను వేశారు. అలాగే భోగి మంటలు వేసి సందడి చేశారు. రిటైర్డ్ ఆర్ఐవో ఎస్.రుగ్మాంగధరరావు తదితరులు పాల్గొన్నారు.
- టెక్కలి, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. భోగి మంటలు వేసి విద్యార్థినీ విద్యార్థులు సందడి చేశారు. ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షురాలు సుధాప్రియ, కోశాధికారి టంకాల నాగరాజు, డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డ్యాన్స్‌తో అలరించిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

రణస్థలం, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ఎన్ఈఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో శుక్రవారం సంక్రాతి సంబరాలు ఘనంగా జరిగాయి. స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులు వేసిన ముగ్గులు చూపర్లను ఆకట్టుకున్నాయి. విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు సందడిగా డ్యాన్స్ చేశారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ నడుకుదిటి తేజాబాబు, సర్పంచ్ నడుకుదిటి రజిని, చందు, సీఐ అవతారం, తహసీల్దార్ ఎస్.ప్రసాద్, ఎస్ఐ ఎస్.చిరంజీవి తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు. అలాగే గిరివానిపాలెంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే ఈశ్వరరావు పూజలు చేశారు.


డ్యాన్స్ చేస్తున్న ఎమ్మెల్యే ఎన్ఈఆర్


ఎచ్చెర్ల: శివానీలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు


శ్రీకాకుళం కల్చరల్: గాయత్రి కళాశాలలో భోగి మంటలు వేస్తున్న దృశ్యం


టెక్కలి: ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో..

బీజేపీ అధ్యక్షుడిగా 'అన్నెపు'



ఆమదాలవలస, జనవరి 10(ఆంధ్రజ్యోతి): బీజేపీ ఆమదాలవలస పట్టణ అధ్యక్షుడిగా 14వ వార్డు ఐజే నాయుడు కాలనీకి చెందిన అన్నెపు ధనుంజయరావును ఆ పార్టీ నియమించింది. ఈ మేరకు శుక్రవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పేడాడ సూరపునాయుడు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలుపుతూ సన్మానించారు. బీజేపీ నాయకులు పాతిన గడ్డెయ్య, గరుగుబిల్లి వెంకటరావు, వేల్పుల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి ఘటన పునరావృతం కానివ్వొద్దు


వినతి పత్రం అందిస్తున్న ఎంపీ కలిశెట్టి

రణస్థలం, జనవరి 10(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో జరిగిన ఘటన చాలా బాధాకరమని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా టీటీడీ ఆలయాల్లో, కల్యాణ మండపాల్లో టోకెన్లు జారీ చేసే అంశాన్ని పరిగణించాలని, అవసరమైతే గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను వినియోగించుకోవలన్నారు. శుక్రవారం టీడీపీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, జేఈవో వెంకన్నచౌదరిని కలిసి వినతపత్రం అందించారు.

వివేకానంద సూక్తులు పాటించాలి

ఆమదాలవలస, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థి స్వామి వివేకానంద సూక్తులను పాటించి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్యాంసుందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కళాశాల ప్రాంగణంలో స్వామి వివేకానంద జయంతి వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలతోపాటు జానపద గీతాలు, క్లాసికల్ నృత్యాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. విజేతలకు పట్టణ రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు జె.వెంకటేశ్వరరావు, ప్రస్తుత కార్యదర్శి జె.రవిబాబు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు బహుమతులు అందించారు.

రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ జామ్


గేటు మధ్యలో నిలిచిపోయిన వాహనాలు

ఇచ్ఛాపురం, జనవరి 10(ఆంధ్రజ్యోతి): రైల్వే ఉత్తర క్యాబిన్ రత్తకన్న ఎల్‌సీ గేటు వద్ద ట్రాఫిక్ జామ్ నెలకొంది. దీంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నా రు. ఇరువైపులా రైళ్లు ఒక్కసారి రావడంతో గేటుకు రెండు పక్కల వందలాది కార్లు, వ్యాన్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు నిలిచిపోయాయి. 20 నిమిషాలపాటు గేట్ తీయకపోవడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. గేట్ తీసిన తర్వాత ఇరు వైపుల వాహనాలు ఒకేసారి గేటు దాటే క్రమంలో మధ్యలో ట్రాఫిక్ జామ్ అయింది. మరో రైలు వచ్చేస్తుందని గేట్‌మన్ హారన్ కొడు తూ చెబుతున్నా వాహనాలు కదలకపోవడంతో గందరగోళం నెలకొంది. తర్వాత ఒకొక్కటిగా వాహనాలు కదలడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

బాల సంజీవిని పంపిణీ

ఇచ్ఛాపురం, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ఈదుపురం పంచాయతీ పరిధిలో గల అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు బాల సంజీవిని శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్తు వరప్రసాద్, జడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

ఆమదాలవలస, జనవరి 10(ఆంధ్రజ్యోతి): సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న ఉద్యోగ పోటీతత్వాన్ని ఎదుర్కోవడానికి ఎంతో ఉపయోగపడే క్రీడల్లో యువత రాణించాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ఏపీఎల్ సూపర్‌సిక్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీతా విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఏటా సంక్రాంతి వేడుకల్లో భాగంగా ఈ క్రీడలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులు సనపల మోహన్ సురేష్, కామినేని సంతోష్‌లను ఎమ్మెల్యే అభినందించారు.

గోవులతోనే రైతులకు ఆర్థిక భరోసా

బూర్జ, జనవరి 10(ఆంధ్రజ్యోతి): గోవులతోనే రైతులకు ఆర్థిక భరోసా లభిస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం ఓవీపేట, ఓపీవాడ గ్రామాల్లో గోవుల శాలలను, అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ, వాటర్‌ప్లాంట్, తాగునీటి బోరును ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం గోవులను రక్షించేందుకు వంద శాతం రాయితీపై నిధులు మంజూరు చేసిందన్నారు. అన్ని గ్రామాలకు రహదారుల నిర్మాణం యజ్ఞంలా సాగుతుందన్నారు. మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణనాయుడు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు, పశువైద్యశాఖ జేడీ, ఏడీ తదితరులు పాల్గొన్నారు.

సందడిగా ఫేర్‌వెల్


విద్యార్థినుల నృత్య ప్రదర్శన

సోంపేట, జనవరి 10(ఆంధ్రజ్యోతి): స్థానిక జూనియర్ కళాశాలలో ఫేర్‌వెల్‌ను శుక్రవారం సందడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎ.మోహనరావు మాట్లాడుతూ.. విద్యార్థులు అంకితభావంతో చదువుకుంటూ రాణిస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సహలాలపుట్టుగ, బూరగాం, మోడల్ పాఠశాల హెచ్ఎంలు ప్రమోద్ పాడీ, ఎం.సోమేశ్వరరావు, చిన్నాజీ వర్మ, అధ్యాపకులు పి.రజనీకుమారి, ఎ.రామినాయుడు తదితరులు ఉన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

అరసవల్లి, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ భద్రత కల్పించాలని పీఏసీఎస్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం నగరంలోని డీసీసీబీ బ్యాంకు ఎదుట పీఏసీఎస్ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. 2019లో జారీ చేసిన జీవో-36ను గత వైసీపీ ప్రభుత్వం అమలు చేయలేదని, ఆ జీవో ఇచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు అధికారంలోకి వచ్చిందని ఇప్పటికైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కారక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తేజేశ్వరరావు, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.రంగనాథ్, జిల్లా అధ్యక్షుడు లోలుగు మోహనరావు, కార్యదర్శి బి.రామారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డీసీసీబీ సీఈవో వరప్రసాదరావుకు వినతిపత్రం అందజేశారు.

సంతవురిటిలో అల్లూరి విగ్రహావిష్కరణ


అల్లూరి విగ్రహావిష్కరణలో పాల్గొన్న గ్రామస్థులు

జి.సిగడాం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): తెలుగు జాతి పౌరుషాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని సంతవురిటి గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని శుక్రవారం సర్పంచ్ బుడారి లక్ష్మణరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలబొమ్మ వెంకటేశ్వరరావు, మడ్డువలస ప్రాజెక్టు వైస్‌చైర్మన్ బాలబొమ్మ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

జి.సిగడాం, జనవరి 10(ఆంధ్రజ్యోతి): అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బాటలు వేస్తుందని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు(ఎన్ఈఆర్) అన్నారు. నిద్దాం, అద్వానంపేట గ్రామాల మీదుగా జి.సిగడాం రైల్వేస్టేషన్ వరకు రూ.4.30 కోట్లతో బీటీ రహదారి నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. తొలుత పాలఖండ్యాంలో మినీ గోకులాన్ని ఆయన ప్రారంభించారు. ప్రతీ గ్రామానికి రహదారుల నిర్మాణమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. కార్యక్రమాలలో కూటమి నాయకులు కుమరాపు రవికుమార్, మీసాల రవికుమార్, పైల విష్ణుమూర్తి, బాలబొమ్మ వెంకటేశ్వరరావు, వజ్జపర్తి రఘురాం, ఎంపీడీవో జి.రామకృష్ణ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

నాటుబాంబు పేలి వ్యక్తికి గాయాలు


వివరాలు సేకరిస్తున్న దృశ్యం

మెళియాపుట్టి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండ లంలోని కోతి కోలగాం గ్రామానికి చెందిన జనా విశ్వనాథం నాటుబాంబు కడుతుం డగా బుధవారం రాత్రి పేలి అతడికి గాయాలయ్యాయి. వెంటనే పలాస లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తర లించి చికిత్స అందిస్తున్నట్లు సీఐ రామారావు తెలిపారు. వన్యప్రాణు లను వేటాడేందుకు నాటు బాంబు లు తయారు చేస్తుండగా ఈ ప్రమా దం జరిగి అతని చేతికి గాయాలయ్యాయి. ఈ మేరకు విశ్వనాథంపై కేసు నమోదు చేసి గ్రామంలో దర్యాప్తు చేపట్టి నట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలి పారు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న కారు: ఇద్దరికి గాయాలు


గాయపడిన వ్యక్తులు

నందిగాం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): నందిగాం మం డలం సుభద్రాపురం సమీపం లో హైవేపై శుక్రవారం జరి గిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరి కి గాయాల య్యాయి. పోలీ సులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఇచ్ఛాపురం మండ లం తేలికుంచి నుంచి ట్రాక్టర్‌తో ధాన్యం నందిగాం తీసుకువచ్చి అన్‌లోడ్ చేసి తిరిగి పలాస వైపు వెళ్తుం డగా సుభద్రాపురం వద్ద వెనుక నుంచి వస్తున్న కారు బలంగా ఢీకొంది. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ దుంప నారాయణ, రైతు బి.భూపతిలకు గాయాల య్యాయి. వెంటనే వీరిని హైవే అంబులెన్స్‌లో టెక్క లి జిల్లా కేంద్ర ఆసు పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కారులో ఎయిర్ బెలూన్ ఓపెన్ కావ డంతో అందులో ప్రయాణిస్తున్న వారికి ఎటు వంటి గాయాలు కాలేదు. ఎస్ఐ షేక్ మహ్మద్ అలీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు నుంచి జారిపడి..

ఆమదాలవలస, జనవరి 10(ఆంధ్రజ్యోతి): స్థానిక రైల్వే స్టేషన్‌లో శుక్రవారం పెద్ద ప్రమాదం తప్పింది. స్థానికులు, రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. భువనేశ్వర్ నుంచి విశాఖ వైపు వెళుతున్న రైలు.. మూడో నెంబరు ప్లాట్‌ఫారంపై ఆగింది. ఇంతలో ఓ ప్రయాణికుడు కాలుజారి ఆ రైలు కింది భాగంలో పడి పట్టాల మధ్య ఇరుక్కుపోయాడు. దీన్ని గమ నించిన తోటి ప్రయాణికులు అప్రమత్తమై కేకలు వేయడంతో రైల్వే అధికా రులు రైలును కాసేపు నిలిపివేశారు. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రైన్ కింద ఇరుక్కుపోయిన ఆ వ్యక్తిని బయటకు తీసి రక్షించారు. గాయపడిన అతడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

వేర్వేరు గ్రామాల్లో చోరీ

ఎచ్చెర్ల, జనవరి 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని రెండు వేర్వేరు గ్రామా ల్లో జరిగిన చోరీపై శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు అందింది. ఎస్ఐ వి.సం దీప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చినకొంగరాం గ్రామానికి చెందిన నేతింటి మీనాకుమారి తన ఇంటి బీరువాలో ఉంచిన రెండున్నర తులాల బంగారం ఆభరణాలు కన్పించడం లేదని ఫిర్యాదు చేశారు. అలాగే కుంచాల కురమయ్యపేట గ్రామానికి చెందిన రాయవలస దిలీప్‌కుమార్ ఇంట్లో అర తులం బంగారం అపహరణకు గురైందని ఫిర్యాదు చేశారు. ఇరువురి ఫిర్యా దుల మేరకు వేర్వేరుగా కేసులు నమోదు చేసినట్టు తెలిపారు.

10 మంది జూదగాళ్లపై కేసు నమోదు

గార, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ఎస్‌డీఎన్ పేట వద్ద పేకాటాడుతున్న పది మందిపై కె.మత్స్య లేశం వద్ద పేకాట ఆడుతున్న 22 మందిపై శుక్ర వారం కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఆర్.జనార్దనరావు తెలిపారు. వారి నుంచి రూ.29 వేలు, మరో శిబిరం నుంచి రూ.31 వేలు చొప్పున నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు.

లారీ డ్రైవర్‌కు జైలు, జరిమానా

రణస్థలం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): లారీ డ్రైవర్ ఎ.ఈశ్వరరావుకు ఆరు నెలల జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ ఏఎంఎఫ్‌సీ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శ్రీకాకుళం కోర్టు న్యాయాధికారి భరణి తీర్పు ఇచ్చారని జేఆర్ పురం ఎస్ఐ చిరంజీవి శుక్రవారం తెలిపారు. 2019లో జరిగిన రోడ్డు ప్రమా దంలో దేరసాం గ్రామానికి చెందిన రాము మృతి చెందాడు. ఆ ఘటనకు బాధ్యుడైన డ్రైవర్ ఈశ్వరరావుకు శిక్ష విధిస్తూ న్యాయాధికారి తీర్పు ఇచ్చి నట్టు ఎస్ఐ తెలిపారు.

సమస్యల పరిష్కారంలో 'నూతలపాటి' అవిశ్రాంత పోరాటం


పరమేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఏపీటీఎఫ్ నేతలు

కాశీబుగ్గ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం లో నూతలపాటి పరమేశ్వరరావు అవిశ్రాంత పోరాటం చేశారని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.మదన్‌మోహన్ అన్నారు. సంఘ నేత పరమేశ్వరరావు తృతీయ వర్ధంతిని శుక్రవారం కాశీబుగ్గ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిం చారు. రాష్ట్రంలో 77 ఏళ్లుగా ఏపీటీఎఫ్ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తోందని, ఇందులో 56 ఏళ్ల పాటు పరమేశ్వరరావు భాగస్వామ్యమయ్యారన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి చావ లి శ్రీనివాస్, దాసరి రామ్మోహన్‌రావు, సుభాష్‌బాబు, భీమారావు తది తరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీముఖలింగేశ్వరుని గ్రామోత్సవం

జలుమూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): శ్రీముఖలింగంలోని శ్రీముఖలిం గేశ్వరస్వామి గ్రామోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పు ష్య శుద్ధ ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పర్వదినం సందర్భంగా ఉదయం అర్చకులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఉత్సవ మూర్తులను పల్లకిలో వేంచేపు చేసి తిరువీధి చేపట్టారు. మహిళలు, భక్తులు పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు చేసి మంగళ హారతులు అందిం చి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పి. ప్రభాకరరావు, అర్చకులు నారాయణమూర్తి, సింహాచలం, అచ్యుత, అప్పారా వు, యోగి, శ్రీకృష్ణ, శివ, పలువురు భక్తులు పాల్గొన్నారు.


గ్రామోత్సవంలో స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

తాళభద్ర గేటు అంటేనే హడల్

- వేసి ఉంచిన సమయమే ఎక్కువ..
- అత్యవసర సమయాల్లో తప్పని ఇబ్బందులు
- అండర్ పాసేజ్ నిర్మించాలంటున్న ప్రజలు

వజ్రపుకొత్తూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): వజ్రపు కొత్తూరు, పలాస మండలాల ప్రజలు నిత్యం రాకపోక లు సాగించే మార్గంలో ఉన్న తాళభద్ర గేటు పేరు వింటేనే హడలెత్తిపోయే పరిస్థితి నెల కొంది. సు మారు 100 గ్రామాల ఉద్దాన ప్రజలు ఈ గేటు దాటు కుని నిత్యం వివిధ పనులపై రాక పోకలు సాగిస్తుం టారు. అయితే ఇక్కడ ఉన్న రైల్వే గేటు తీసి ఉంచే సమయం కన్నా వేసి ఉంచిన సమయమే అధికమని, దీంతో రోజూ గంటల తరబడి ఇబ్బందులు పడాల్సి వస్తోందని ప్రయాణికులతో పాటు వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. ఎంత అత్యవసర పరిస్థితి అయినా ఇక్కడ ఇబ్బంది పడాల్సిందేనన్న వాదనలు వినిపిస్తున్నాయి. రైళ్ల రాకపోకల సంఖ్య పెరగడంతో ఇక్కడ వాహనాలు వేచి ఉన్న సమయమూ ఎక్కువై ప్రధానంగా కార్లు, బస్సులు ఇతర భారీ వాహనాలు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఎదురవు తోంది. గేటు సమస్య వల్ల తాము సకాలానికి విధులకు చేరుకోలేకపోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్య సేవల కోసం పలాస, కాశీబుగ్గ వెళ్లా లన్నా ఈ గేటు వల్ల ఇక్కట్లకు గురవుతున్నామని పలు గ్రామాల ప్రజలు వాపో తున్నారు. గడచిన కొన్నేళ్లుగా ఈ సమస్య ఉన్నా, రైల్వే అధికారుల దృష్టికి అనేక మార్లు విన్నవించినా పట్టించుకునే నాథుడే కరువయ్యా రన్న వాదనలు వినిపిస్తున్నాయి. హౌరా-చెన్నై మెయిన్ లైన్ కావడం, పాసింజర్, గూడ్స్ రైళ్ల సంఖ్య ఎక్కువ కావడంతో విద్యార్థులు, రోగులు, ఉద్యోగులు నిత్యం


తాళభద్ర గేటు వద్ద వేచి ఉన్న వాహనాలు, ప్రజలు

ఇక్కడ నరకాన్ని చూడాల్సి వస్తోందని పలువురు పే ర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబం ధిత అధికారులు స్పందించి అండర్ పాసేజ్ నిర్మా ణానికి చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలతో పాటు పలువురు వాహనదారులు, ప్రయాణికులు కోరు తున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



తాళభద్ర రైల్వే గేటుతో నిత్యం ఇబ్బందులు పడుతున్నాం. ముఖ్యం గా విద్యార్థులు, ఉద్యోగులు సమ యానికి చేరుకునేందుకు కనీసం అరగంట ముందు ఇళ్ల వద్ద బయ లుదేరాల్సి వస్తోంది. రైళ్ల సంఖ్య పెరగడం, ప్రధాన రైలు మార్గం కావడంతో గేటు ఎక్కువ సమయం వేసే ఉంటోంది. అత్యవసర సేవలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

-రెయ్య గున్నయ్య,
యువజన సంఘం ప్రతినిధి, పల్లిసారథి

అండర్ పాసేజ్ నిర్మించాలి



తాళభద్ర రైల్వేగేటుతో ఉద్దాన ప్రాంత వాసులు ఇబ్బందులుపడు తున్నారు. కనీసం అండర్ పాసేజ్ నిర్మాణం చేపట్టినా కొంతమేర ఇబ్బందులు తొలగుతాయి. అత్యవ సర సమయాల్లో ఎంతో అనుకూలంగా ఉంటుంది. ఆ దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

-సాన కృష్ణ,
మాజీ సర్పంచ్, చినవంక

క్షేత్రస్థాయిలో అధికారులేం చేస్తున్నారు?

- ప్రజా వినతుల పరిష్కారంలో జాప్యం ఎందుకు
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆగ్రహం

టెక్కలి, జనవరి 10(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుంచి ఎక్కువ సంఖ్యలో వినతులు వచ్చాయి. అలాగే పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ ద్వారా కూడా అనేకం వచ్చాయి. అయితే వాటి పరి ష్కారంలో క్షేత్రస్థాయిలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. వీఆ ర్వోలు, విలేజీ సర్వేయర్లు, రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారంటూ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆగ్ర హం వ్యక్తంచేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం టెక్కలి, పలాస రెవెన్యూ డివిజన్ల రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్జీల పరిష్కారం లో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. టెక్కలి మండలం చాకిపల్లి, మేఘవరం రెవె న్యూ సిబ్బంది పనితీరుపై కలెక్టర్ విరుచుకుపడ్డారు. మీరు మారరంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. టెక్కలి, మెళియాపుట్టి, కొత్తూరు, ఎల్ఎన్‌పేట, సారవకోట, హిర మండలం మండలాల రెవెన్యూ అధికారుల పనితీరును మెరుగుపరుచు కోవాలన్నారు. పలు మండలాల్లో వీ



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ఆర్వోలు నెలల తరబడి సెలవులో ఉన్నారని, వారు ఎం దుకు సెలవుల్లో ఉన్నారని ఆయా తహసీల్దార్లను కలెక్టర్ ప్రశ్నించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, మైనర్ లిటిగేషన్స్, డి.పట్టా ఎసైన్డ్ భూములు అర్జీలు పరి ష్కారం తదితర అంశాలపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలని, జాప్యం వీడాలన్నారు. లక్ష్యాలు అధిగమిం చాలని, వెనుకబడితే సహించేది లేదని హెచ్చరించారు. టెక్కలిలో అద్దె భవనాల్లో ఉన్న శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఏయే శాఖలకు భవనాలు అవసరమో ఆరా తీశా రు. అద్దెలు వేలకు వేలు చెల్లించే కంటే ఖాళీగా ఉన్న పాత జిల్లా కేంద్ర ఆసుపత్రి భవనా ల్లోకి ఆయా శాఖల కార్యాలయాలు మార్చాలని పలు శాఖల అధికారులకు సూచించారు. సమావేశంలో డీఆ ర్వో ఎం.వెంకటేశ్వరరావు, టెక్కలి, పలాస ఆర్డీవోలు ఎం. కృష్ణమూర్తి, జి.వెంకటేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పద్మావతి, లావణ్య, తహసీల్దార్లు పాల్గొన్నారు.

చెత్త తొలగింపు



జలుమూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీముఖలిం గేశ్వరాలయం వెనుక భాగాన ఉన్న చెత్తా చెదారా లను పంచాయతీ అధికా రులు తొలగించారు. గురువారం 'ఆంధ్రజ్యోతి' లో 'ఆలయ సమీపంలో దుర్గంధం' శీర్షికన ప్రచురించిన కథనానికి పంచాయతీ అధికారు లు స్పందించారు. ఎక్స్‌కవేటర్ సాయంతో వంశధార కరకట్టలపై ఉన్న చెత్తను తొల గించారు. భక్తులు హర్షం వ్యక్తంచేశారు.

చెరువు ఆక్రమణపై సర్వే

హరిపురం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): హరిపురం పెద్ద చెరువు ఆక్రమణలపై రెవె న్యూ అధికారులు సర్వే చేపట్టారు. సర్వే నెం 97లో 11 ఎకరాల చెరువు విస్తీర్ణంలో సుమా రు ఎకరా ఆక్రమణలకు గురి కావడంతో గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆర్ఐ చిన్నారావు, మండల సర్వేయర్ బాబూరావు సర్వే చేపట్టారు. చెరువుతోపాటు గోర్జి కలిపి ఎకరా వరకు ఆక్రమణకు గురైనట్లు గుర్తిం చారు. ఆక్రమణ ప్రదేశంలో పక్కా భవనాలు, షెడ్లు వెలిసినట్లు తెలిపారు. నివేదికను ఉన్న తాధికారులకు అందజేస్తామన్నారు. కార్యక్ర మంలో గ్రామ సర్వేయర్ గోపీనాథ్, వీఆర్వో గజానంద్, సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన బలోపేతానికి కృషి


జెండాను ఎగురవేస్తున్న దుర్గారావు

పలాసరూరల్,జనవరి 10(ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ గ్రామాల్లో బలోపేతానికి కృషి చేస్తున్నా మని పలాస నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి వి.దుర్గారావు అన్నారు. పెదనారా యణపురంలో శుక్రవారం పార్టీ జెండాను ఆవి ష్కరించారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామా ల్లో ప్రచారం చేసి పార్టీని బలో పేతం చేయడం ద్వారా స్థానిక ఎన్నికలకు సిద్ధమవు తోందన్నా రు. ఈ సందర్భంగా గ్రామంలో తాగు నీటిని అందించాలని స్థానికులు కోరగా ఆర్‌డబ్ల్యూ ఎస్ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు బెండి నీలకంఠం, నగేష్, జన సైనికులు, మహిళలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వంతెన పనులు పూర్తి చేస్తాం: ఎమ్మెల్యే బగ్గు

పోలాకి, జనవరి 10(ఆంధ్రజ్యోతి): వనితమండలం వద్ద వంతెన పనులను త్వరలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నా రు. ఈ మేరకు శుక్రవారం వనిత మండలం రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లా డుతూ.. రోడ్డు పనులు చేపడతా మని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నా నన్నారు. కూటమి ప్రభుత్వంలో రోడ్ల మరమ్మతులు, రోడ్ల నిర్మాణా లు చురుగ్గా సాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు ఎంపీ నాయుడు, రోణంకి కృష్ణంనాయుడు, బైరి భా స్కరరావు, సూరపు నారాయణదాస్, తహసీల్దార్ ఎం. సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

ఏనుగుల దాడిలో గాయపడిన వ్యక్తికి పరిహారం చెల్లింపు

పాతపట్నం, జనవరి 10(ఆంధ్రజ్యోతి): కొత్తూరు మండ లం కడుము గ్రామంలో 2023 మే 8న జరిగిన ఏనుగుల దాడిలో గాయపడిన అదే గ్రామానికి చెందిన కిల్లారి రాములుకు అటవీశాఖ ద్వారా మంజూరైన రూ.75 వేలు నష్టపరిహారాన్ని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శుక్రవారం బాధి తుడికి అందజేశారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ పట్ట అమ్మన్నాయుడు, ఎల్.ఈశ్వరరావు, ఎఫ్ఎస్‌వోలు యశ స్వి, కె.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


రాములుకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

నేటి నుంచి రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలు

పలాస, జనవరి 10(ఆంధ్రజ్యోతి): టెన్నికాయట్ ఫెడ రేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం నుంచి రెండు రోజుల పాటు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.తవిటయ్య తెలిపారు. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానాన్ని సిద్ధం చేసే పనులను పరిశీలించారు. ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు వారి నైపుణ్యం బట్టి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. గత ఏడాది ఇక్కడ ఈ పోటీలు నిర్వహించారు.


మైదానాన్ని సిద్ధం చేస్తున్న నిర్వాహకులు

హిరమండలంలో తాగునీటి సమస్య

హిరమండలం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): హిరమండ లం మేజర్ పంచాయతీలో మూడు రోజులు గా తాగునీటి సమస్య నెలకొంది. రక్షిత నీటి పథకం కొళాయిల ద్వారా తాగునీరు సరఫరా కాకపోవడంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. అసలే పండగ సీజన్ కావడం, నీటి సరఫరా కాకపోవడంతో వంశధార నదికి వెళ్లి తీసుకు రావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. తగుచర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ విషయమై పంచా యతీ ఈవో హరికృష్ణను వివ రణ కోరగా గొట్టా బ్యారేజీ దిగువన ఉన్న పంప్‌హౌస్‌కు చెందిన రెండు మోటార్లు పాడయ్యాయన్నారు. కొత్త మోటార్లు కొనుగోలు చేశామని, వీటిని అమర్చి ఆదివారం నాటికి యథావిధిగా కొళాయిల ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు.


నీటి కోసం దూరప్రాంతం వెళుతున్న మహిళలు

ఆర్టీసీ బస్సులో ఎక్కి.. ప్రజల సమస్యలు తెలుసుకుని..

రణస్థలం, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వర రావు ప్రయాణించారు. శుక్రవారం జి.సిగడాం పర్యటన ముగించుకుని ఎమ్మెల్యే ఎన్‌ఈఆర్ రణస్థలం వస్తుండగా.. చీపురుపల్లి నుంచి శ్రీకాకుళం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎక్కారు. వృద్ధులు, విద్యా ర్థులు, మహి ళలతో మాట్లాడి కూటమి ప్రభుత్వం పని తీరుపై అడిగి తెలుసుకున్నారు. సకాలంలో ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని, రోడ్లు బాగు చేయడంతో పల్లెలకు సంక్రాంతి కలిసి వచ్చిందని పలువురు ఎమ్మెల్యేకు తెలిపారు.


ఆర్టీసీ బస్సులో వృద్ధుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎన్‌ఈఆర్

న్యూస్ బాక్స్

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు

కోటబొమ్మాళి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసుకోవాలని మండల విస్తరణా ధికారి జె.ఆనందరావు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమా వేశ మందిరంలో కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమీ క్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుధ్య పనులు, కాలువల శుభ్రత, ఉపా ధి హామీ పనుల పరిశీలన, ఎస్‌హెచ్‌జీలను సంఘటితంగా తయారు చేసేలా శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో కార్యద ర్శుల సంఘం మండల అధ్యక్షుడు డి.బాల కృష్ణ, ఎన్.నరేష్, వి.రమేష్ తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ

నరసన్నపేట, జనవరి 10(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సందర్భంగా స్థానిక గ్రామపం చాయతీ కార్యాలయంలో శుక్రవారం పారి శుధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు, దుస్తులను సర్పంచ్ బి.శంకరరావు, ఈవో దాక్షాయిణి, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వా ర్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీలకు...

కొత్తూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఇప్పగూడ, రేగులపాడు గిరిజన ప్రాంతాల్లో ఆడపిల్ల సేవా సొసైటీ వ్యవస్థాపకురాలు లావణ్య శుక్రవారం పర్యటించి గిరిజనులకు దుస్తులు, పెన్నులను పంపిణీ చేశారు. ఆయా గ్రామాలను సందర్శించి ఆదివాసీల జీవన విధానాలు, వారి ఆర్థిక స్థితిగతులను, సమస్యలను అడిగితెలుసుకున్నారు. రాము, హేమ దంపతుల సహకారంతో సర్పంచ్ ఇలీషాజెంట్ ఫౌండేషన్ తరఫున దుస్తులను అందించారు.

ఎస్ఐగా కృష్ణప్రసాద్


కె.కృష్ణప్రసాద్

హరిపురం, జనవరి10 (ఆంధ్రజ్యోతి): ఎస్ఐగా కె.కృష్ణప్రసాద్‌ను నియమిం చారు. శ్రీకాకు ళం క్రైం స్టేషన్ నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ ఖాదర్ భాషా సస్పెన్షన్‌కు గురికాగా నెలరోజులుగా స్టేషన్ బాధ్యతలు సీఐ తిరుపతిరావు నిర్వహిం చారు. కృష్ణప్రసాద్‌కు సిబ్బంది స్వాగతం పలికి అభినందించారు.

పాడి రైతులకు ప్రోత్సాహం: ఎమ్మెల్యే ఎంజీఆర్

పాతపట్నం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పాడి రైతులకు కూటమి ప్రభుత్వం ప్రోత్సా హకాలు అందిస్తోందని, వీటిని సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. స్థానికంగా అక్కుం ద్ర ఆదినారాయణకు ప్రభుత్వం మంజూరు చేసిన గోశాలను శుక్రవారం ప్రారంభిం చారు. పశు సంవర్ధక శాఖ టెక్కలి డీడీ డా.వి.జయరాజు మాట్లాడుతూ.. రెండు, నాలుగు, ఆరు పశువుల పెంపకానికి గాను లబ్ధిదారులకు గోకులాలను మంజూ రుచేశామన్నారు. జిల్లాలో 1,050 యూనిట్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 630 వరకు నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. కార్య క్రమంలో ఏడీ డా.మంచు కరుణాకరరావు, ఏపీవో ఎ.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

- వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్థానిక వేంకటేశ్వర స్వామిని ఎమ్మెల్యే గోవిందరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రూ.1.20 లక్షలు విలువచేసే వెండి వస్తువులను అర్చకులకు అందించారు.

తిరుపతి ఘటన బాధాకరం

మందస, జనవరి 10(ఆంధ్రజ్యోతి): కలియుగ వైకుంఠం తిరుపతిలో జరిగిన ఘటన దురదృష్టకరమని వైసీపీ మాజీ మంత్రి డా.సీదిరి అప్పలరాజు అన్నారు. శుక్రవారం ఆయన వాసుదేవ పెరుమాళ్ ను దర్శించుకుని శాంతి పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తిరుపతి ఘటనలో ఆరుగురు భక్తులు మృతి చెందడం తనను కలిచివేసిందన్నారు. కొన్ని నెలలుగా తిరుమల శ్రీవారి ప్రతిష్ఠకు భంగం కలిగేలా జరుగుతున్న అనేక సంఘ టనల మూల్యమే ఈ దుర్ఘటన అని అన్నా రు. దీనికి కారకులైన వారిని కఠినంగా శిక్షిం చాలని, ఇటువంటివి పునరావృతం కాకుం డా చూడాలన్నారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు

ఒడిశా

పర్లాకిమిడి, జనవరి 10(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అన్ని వైష్ణవ ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు శుక్రవారం వైభ వంగా నిర్వహించారు. వేంకటేశ్వర ఆల యంలో భక్తులు వేకువ జాము నుంచే స్వామిని దర్శించుకునేందుకు బారులు తీరారు. ఆలయంలో స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. స్వామి బలరాముని అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి పూజలు చేశారు.

